నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం 16 జూలై 2025 7 పేజీలు





## అధికారులు అంకితభావంతో పనిచేయాలి, బీసీలకు 42% శాతం రిజర్వేషన్లతో

# స్థానిక ఎన్నికలు నిర్వహణ

- -గవర్నర్ ఆర్డినెన్సు రాగానే ఎన్నికల నోటిఫికేషన్
- బిజెపి నేతలు కేంద్రాన్ని ఒప్పించాలి
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది...
- పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ నీటి సరఫరా, శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బీసీలకు 42% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో అభివృద్ధి సంక్షేమ (మిగతా 2లో)







# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా!

## - విద్యా శాఖ ఆంక్షలను బేఖాతరు చేస్తూ తరగతులు ..

**సూర్య- బాన్సువాడ.**

బాన్సువాడలోని ఒక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల యాజమాన్యం తీరు రోజురోజుకి వివాదాస్పద మవుతు ంది. ఈ విద్యాసంవత్సరానికి పాఠశాల గుర్తింపును నిరాకరించినప్పటికీ, తల్లిదండ్రులను మభ్యపెడుతూ గత ఒక నెల కాలంగా తరగతులు నిర్వహించడం గమనార్హం. జిల్లావిద్యాశాఖ అధికారి, ఆధికారికంగా జూన్ 6వ తేదీన గుర్తింపు నిరాకరణ ఉత్తర్వులు జారీ చేశారు. గుర్తింపు రాకపోయినా ఆపాఠశాల యాజ మాన్యం ప్రచారం చేసుకుంటూ అడ్మిషన్స్ తీసుకుంది. అడ్మిషన్స్ తీసుకున్న తల్లిదండ్రులకు అడ్మిషన్స్ ఫీజులు తీసుకున్న రశీదులు కూడా ఇవ్వడం జరిగింది. కాగా జిల్లా విద్యా శాఖ అధికారులు గుర్తింపు ఇవ్వడం లేదంటూ ఆ పాఠశాల (మిగతా 2లో)

# ఆర్టీసీ బస్సుల్లో ఆన్ లైన్ సేవలకు శ్రీకారం

- చిల్లర సమస్యలకు చెక్
- ఆర్డినరీ మినహా అన్ని బస్సుల్లో ఆన్ లైన్ చెల్లింపులు
- ఆన్ లైన్ సేవలతో ప్రయాణికుల హర్షం

**సూర్య,నాగిరెడ్డి పేట్**

2లో





సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ..
తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ
పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
బిక్షపతి
తహసిల్దార్
నిజాంసాగర్
సాయిలు
మండల రేషన్ డీలర్ల
సంఘం అధ్యక్షులు
నిజాంసాగర్ మండలం రేషన్ డీలర్ల సంఘం





# ఎరువుల దుకాణం... వ్యాపారాలు చెప్పిందే వేదం



## - సూర్య కథనానికి స్పందన

## - తనిఖీ చేసిన అధికారులు

సూర్య ఎఫెక్ట్

**సూర్య రెంజల్ :**

ఎరువుల దుకాణం... వ్యాపారులు చెప్పిందే వేదం అనే కథనాన్ని సూర్య పత్రికలో ఈనెల 13వ తేదీన ప్రచురించడం కావడంతో అధికారులు స్పందించి క్రిమిసంహారక ఎరువుల దుకాణాలను మంగళ వారం తనిఖీ (మిగతా 2లో)

సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ..
తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ
పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శివ కుమార్
APO
కొప్పుల బాల రాజు
మండల ఫీల్డ్ అసిస్టెంట్
సంఘం అధ్యక్షులు
నిజాంసాగర్ మండల ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు & మండల ఫీల్డ్ అసిస్టెంట్లు





# అధికారులు అంకితభావంతో పనిచేయాలి, బీసీలకు 42% శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

పథకాల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా హాజరైన మంత్రి సీతక్క అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు అంకితభావంతో పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి ముందుగా మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన మంత్రి అనసూయ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు చిత్తశుద్ధితో, మానవతా దృక్పథంతో పని చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులదే కీలకపాత్ర అని పేర్కొన్నారు. బాగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తేవాలని సూచించారు.వారానికి ఒకటి, రెండు సార్లు ఉన్నతాధికారులతో సహ అధికారులు ఫీల్డ్ విజిట్ చేయాలని మంత్రి సూచించారు. అలా జరిగితేనే క్షేత్రస్థాయిలో సమస్యలు అధికారులకు తెలుస్తాయన్నారు. సమస్య ఎక్కడుంటే అక్కడే పరిష్కార మార్గం కూడా ఉంటుందని, సమస్య జటిలం అయ్యేదాక చూసుకోవద్దని అధికారులకు హితవు పలికారు. సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారుల తల్లిదండ్రులు, అధికారుల పిల్లలు తలెత్తుకునేలా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించ బోమని హెచ్చరిం చారు. ఇందిరమ్మ ఇండ్లు పనులు త్వరగా పూర్తయ్యేల చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ పనులు చేపట్టి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేలతో కోఆర్డినేషన్ గా వ్యవహరిస్తూ అధికారులు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పలు సమస్యలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తెచ్చారు, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ పథకం పనులు నిర్లక్ష్యంగా జరుగుతున్నాయని తెలిపారు.జిల్లా అటవీశాఖ అధికారి భోగ నికిత, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి,జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో ఆన్ లైన్ సేవలకు శ్రీకారం

**సూర్య,నాగిరెడ్డి పేట్**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ బస్సుల్లో ఆన్ లైన్ సేవలకు శ్రీకారం చుట్టింది. ఆర్టీసీ బస్సుల్లో చిల్లర కోసం ఇదివరకు బస్సు కండక్టర్లు , ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడేవారు. ప్రయాణికులు, కండక్టర్ల ఇబ్బందులన్నింటినీ చెక్ పెట్టేందుకు ఆర్టీసీ సంస్థ బస్సుల్లో ఆన్ లైన్ సిస్టమ్ ను ప్రవేశపెట్టింది. జిల్లాలో ఈ ఆన్ లైన్ సేవలను ఇటీవల ప్రారంభించి ంది.ఆన్ లైన్ ద్వారా ప్రయాణికులు టికెట్ డబ్బులు చెల్లించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అడుగులు వేసింది. నూతనంగా ఇంటెలిజెన్స్ టికెట్ ఇష్యుయింగ్ మిషన్స్ (ఐ –టిమ్స్) లని ప్రవేశపెట్టింది. ఈ మిషన్ల ద్వారా ప్రయాణికులు యూపీఐ, గూగుల్ పే, ఫోన్ పే ల ద్వారా టికెట్టుకు సరిపడా డబ్బులను ఆన్ లైన్ లో చెల్లించి టికెట్ పొందేందుకు అవకాశం ఉంది. కండక్టర్ ఐ –టిమ్స్ మిషన్ లో ప్రయాణికుడి గమ్యస్థానం ఎంటర్ చేసిన తర్వాత క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు చెల్లిస్తే వెంటనే మిషన్ నుంచి ప్రయాణికుని టికెట్ బయటికి వస్తుంది.దీంతో ఇక టికెట్ కోసం ప్రయాణికుల జేబులో డబ్బులు ఉండాల్సిన అవసరం లేదు, చిల్లర కోసం ఇబ్బందులు పడాల్సిన పని అసలే లేదు. ఈ ఆన్ లైన్ సదుపాయం ఉమ్మడి జిల్లాలోని నిజామాబాద్,కామారెడ్డి , బాన్సువాడ, బోధన్,ఆర్మూర్ తదితర డిపోల్లో ఎక్స్ ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ ,తదితర సర్వీస్ లలో ఈ సేవలను అమలు చేస్తున్నారు. ఆర్డినరీ బస్సులు ,పల్లె వెలుగు బస్సులు మినహా అన్ని ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లో ఈ ఆన్ లైన్ సేవలు అందిస్తున్నారు. ఐ– టిమ్స్ మిషన్ల ద్వారా ఆన్ లైన్ చెల్లింపులపైన సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారి ద్వారా బస్సు కండ క్టర్లకు, వన్ మెన్ సర్వీస్ చేసే డ్రైవర్లకు వీటిపైన శిక్షణ ఇచ్చారు.దీంతో బస్సుల్లో ఆన్ లైన్ సేవలు విజయవంతంగా అమలు చేస్తున్నారు.

**- ఆర్టీసీ బస్సు ల్లో చిల్లర సమస్యలకు చెక్ పడింది.**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ బస్సుల్లో ఆన్ లైన్ సేవలు ప్రారంభించడంతో బస్సుల్లో చిల్లర సమస్యలకు చెక్ పడిందని కండక్టర్లతోపాటు ప్రయాణీకులంటున్నారు. ఇంతకుముందు చిల్లర కోసం కండక్టర్లు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో ఆన్ లైన్ సేవలు ప్రారంభం కావడంతో చిల్లర సమస్యలకు తెరపడింది. ఆన్ లైన్ విధానంలో డబ్బులు చెల్లించే వెసులుబాటు ఉండటంతో ప్రయాణికులకు, కండక్టర్లకు చిల్లర కోసం ఇక ఇబ్బందిపడాల్సిన అవసరం లేదు. ఆర్టీసీ సంస్థ బస్సుల్లో ఆన్ లైన్ సేవలు ప్రారంభించడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు నిజామాబాద్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాక

**సూర్య - మోపాల్**



తెలంగాణ రాష్ట్రా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ నెల 16న జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. ముందుగా హైదరాబాద్ నుంచి డిచ్ పల్లి 7వ పోలీస్ బెటాలి యాన్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగే రెండవ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాన భోజన అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కు చేరుకుంటారు. అక్కడ జిల్లా అధికారులు, కవులు కళాకారులు, జాతీయ, రాష్ట్ర అవార్డు గ్రహీతలతో ముచ్చటిస్తారు. అనంతరం జిల్లా టీబీ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు.

## మూర్ఛ వ్యాధితో ఒకరు మృతి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన మార్గం రాజు 38 అనే వ్యక్తి మూర్ఛ వ్యాధితో మృతి చెందారని ఎస్ఐ దీపక్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి సోమవారం మధ్యాహ్నం సమయంలో మార్గం రాజు తన పొలాన్ని దున్నేందుకు వెళ్లడన్నారు.సాయంత్రం అయిన ఇంటికి తిరిగి రాకపోయేసరికి తండ్రి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని రాడంతో తండ్రి పొలంవద్దకు వెళ్లి చూడగా తన కుమారుడు పొలంలో మూర్ఛ వ్యాధితో బొర్ల పడి ఉండడంతో కంగారుగా చుట్టు పక్కల వారిని పిలిచి చూడగా తన కుమారుడు మృతి చెందాడని అన్నారు.భార్య మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించమన్నారు.

## పెద్దపులి పై విష ప్రయోగానికి ప్రయత్నించిన నలుగురు నిందితుల అరెస్ట్

**- డిఎఫ్ఓ భోగా నిఖీత**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లాలోని రెడ్డి పెట్ స్కూల్ తండాలో గత రెండు రోజులుగా పెద్దపులి సంచరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు జిల్లా అటవీ శాఖ సిబ్బంది రాత్రింబవళ్లు పెద్దపులి కొరకు విస్తృతంగా అడవిని జల్లెడ పట్టి పెద్దపులి అన్నవాళ్లను గుర్తించారు. గ్రామస్తులుమళ్లీ పెద్దపులి గ్రామానికి వస్తుందని అనుమానంతో కొందరు యువకులు చనిపోయిన ఆవు కళేబరంపై పై విష ప్రయోగం చేశారు.దీంతో పెద్దపులి తిరిగి వచ్చి చనిపోయిన ఆవును తిని ఉండొచ్చు అని దానివల్ల పెద్దపులి చనిపోయి ఉండొచ్చు అని అటవీశాఖ అధికారులు అనుమానంతో రెడ్డిపేట అన్నారం తదితరగా అటవీ ప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు అటవీ శాఖ అధికారుల పెద్దపులి ఆనవాళ్లను అడవిలో సంచరిస్తున్నట్లు పెద్దపులి అడుగులను గుర్తించారు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పెద్దపులిపై విషప్రయోగానికి ప్రయోగించిన స్కూల్ తండా కు చెందిన నలుగురు యువకుల ను మంగళవారం రోజున భుఖ్య మహిపాల్, సలావత్ భూపాల్, గంగావతి కనిర దీపావత్ సంజీవ్ వీరిని అటవీశాఖ సెక్షన్ల ప్రకారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా అటవీశాఖ అధికారి భోగా నిఖీత తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా!

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. కోర్టు లో కేసు వేశాక, కోర్టు తీర్పు ఇంకా రాకముందే, విద్యా సంస్థ తరగతులు ప్రారంభించడం చర్చనీయాంసమైంది.హై కోర్టు జూలై మొదటి వారంలో తీర్పు ఇస్తూ తీర్పు వెలువడిన నాలుగు వారాల్లో సదరు పాఠశాలకు గుర్తింపు ఇచ్చేదిలేనిది తెలుపాలని జిల్లా విద్యాశాఖనుఆదేశించింది. రెండువారాలు గడిచిన ఎటువంటి ఉత్తర్వులు విద్యాశాఖ నుండి రాకపోయినా తరగతులు నడుపుతున్నారు. కార్పొరేట్ విద్య సంస్థకు న్యాయవ్యవస్థ అంటే గౌరవం లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది. విద్యా హక్కూ 2009 ప్రకారం గుర్తింపు లేని పాఠశాల నడపడం నేరం. తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ 1982 ప్రకారం తగిన అధికారుల అనుమతి లేకుండా తరగతులు నిర్వహించడం చట్ట విరుద్ధం అనే విషయం విద్యాసంస్థ యాజమాన్యానికి తెలియదా అని పలువురు విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. కోర్టు పరిధిలో అంశం ఉన్నప్పుడు తరగతులు నిర్వహించడం న్యాయ వ్యవస్థను కించపరచడం కిందకు వస్తుందన్నఅభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**అయోమయం లో పిల్లల భవిష్యత్తు:**

పూర్తి గుర్తింపు లేకుండా విద్యార్థులను చేర్చడం వల్ల,వారు పొందే విద్య పైన న్యాయ బద్ధత ఉండదు. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (%జ%), పరీక్షా ఫలితాల ప్రామాణికతపై సందేహాలు ఉంటాయి.ఈ వ్యవహారం చిన్న విషయం కాదని,నిబంధనలను ధిక్కరించే ధోరణిఅనివిద్యావేత్తలు ,సామాజిక కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఈ వ్యవహారం విద్యార్థుల భవిష్యత్తుతో కూడుకున్నది కాబట్టి, జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎంతఈ.. ఏమంటున్నారంటే.. పాఠశాల వ్యవహారంపై సూర్య ప్రతినిధి మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరావు ను వివరణ కోరగా పాఠశాల కు అనుమతి లేదని, వారు కోర్టుకు వెళ్లారని, పాఠశాల నడిపిస్తున్నందుకు జరిమానా నోటీసులు పంపించామని తెలిపారు. కోర్టు నాలుగు వారాలు గడువు ఇచ్చిందని, ఇప్పటికే రెండువారాలుపూర్తయ్యాయన్నారు. పాఠశాల పూర్తి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

# ఎరువుల దుకాణం... వ్యాపారాలు చెప్పిందే వేదం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టారు.రెంజల్ మండలంలోని పలు క్రిమిసంహారక వ్యాపార సముదాయాలను మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్ తనిఖీ చేపట్టారు.రైతులకు నాణ్యమైనటువంటి మందులను అందించాలని, రైతులకు మాయమాటలు చెప్పి నాణ్యత లేనటువంటి మందులను విక్రయించరాదని హెచ్చరించారు. ప్రభుత్వం అనుమతులు పొందినటువంటి మందులను మాత్రమే విక్రయించాలని, వాటి యొక్క వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని వ్యవసాయ అధికారి వ్యాపారస్తులకు సూచించారు.

## బోనమెత్తిన పోచారం దంపతులు

**సూర్య-బాన్సువాడరూరల్**

ఆషాఢ మాసం పురస్కరించుకుని ఆరెకటికె సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి ఆయనసతీమణి పుష్ప, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొన్నారు.పోచారం శ్రీనివాసరెడ్డి సతీమణి పోచారం పుష్ప సమేతంగా బోనమెత్తి ఊరేగింపులో పాల్గొని, అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఆరెకటికె సంఘం మాజీ అధ్యక్షుడు కిషన్ వాన్కార్, రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మానాల మోహన్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**- డి సి సి బి డైరెక్టర్ శేఖర్ రెడ్డి**

**సూర్య వేల్పూర్**



మానాల మోహన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గంలో మీ కాంగ్రేస్ పార్టీలో ఉన్న ఆధిపత్య పోరులో నెగ్గడానికి నువ్వు ప్రశాంత్ రెడ్డి గారిని విమర్శిస్తు నిరాధారమైన ఆరోపణలు చేయడం సరి కాదని మానాల మోహన్ రెడ్డి ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని డైరెక్టర్ శేఖర్ రెడ్డి అన్నారు ఈరోజు వేల్పూర్ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మరల్చడానికి చేస్తున్న చౌకబారు ప్రయత్నమే 17 వ తారీఖు నువ్వు ప్రకటించిన వేల్పూర్ కార్యక్రమం అని అన్నారు.అధికార పార్టీ ప్రభుత్వంలో ఉంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే స్థితిలో ఉండి కూడా ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీ నాయకులపై చిల్లర రాజకీయాలు చేస్తున్నావు శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి మాట్లాడింది మీరు ఎన్నికలప్పుడు హామీ ఇచ్చినట్టు గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డ్ పెట్టలేదని మరియు టోల్ ఫ్రీ నెంబర్ వ్యవస్థ పెట్టలేదని ప్రశ్నించారు.అది వాస్తవమే కదా అన్నారు.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందని కుటుంబాల గురించి అడిగారు. అందులో తప్పేముంది ఆ విషయం నిజం కాదా అది ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీయడం ఆయన బాధ్యత అని అన్నారుఅధికార పార్టీ నాయకుడిగా పథకాలు ఇప్పించాల్సిన బాధ్యత మీది పథకాలు అందిన వారిని 17 వ తేదీన వేల్పూర్ తీసుకొస్తా అని అన్నావు కదా మేము కూడా సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు.5 లక్షల ఎక్స్ గ్రేషియా రాని వారిని,రైతు భీమా రాని వారిని,2 లక్షల రుణమాఫీ కానీ వారిని, రైతు బంధు రాని వారిని,500 వడ్ల బోనస్ రాని వారిని ,సిలిండర్ డబ్బులు పడని వారిని, జీరో కరెంట్ బిల్ రాని వారిని కూడదీసి వేలాది మందిని 17 వ తేదీన నాడు వేల్పూర్ తీసుకోస్తాం మీరు సిద్ధంగా ఉండాలి అన్నారు.వారికి పథకాలు అందినాయి అని నిరూపించు లేకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పి రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని ఎద్దేవా చేశారు. బి ఆర్ఎస్ పార్టీ మీడియా సమావేశం లో డి సి ఎస్ బి డైరెక్టర్,మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నగాధర్ రెడ్డి,రేగుంట దేవేందర్,కల్లెడ ఏలీయా,బద్దం నర్సారెడ్డి,బద్దం రవి,సామ వెంకట్ రెడ్డి,మిట్టపల్లి మహిపాల్, శర్మ నాయక్,పసుల ముత్తెన్న,యేలేటి రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, లింబారెడ్డి,డొల్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటు

**సూర్య రెంజల్**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గు చేటు అని మాజీ సర్పంచ్ వికార్ పాషా అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని సాటపూర్ చౌరస్తాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న యొక్క దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో దగ్ధం చేపట్టారు. అనంతరం రెంజల్ పోలీస్టేషన్లో తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటని, బహిరంగంగా ఎమ్మెల్సీ కవితక్కకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరగాలని పోరాటంలో వీర వనితగా ఉద్యమించి కవిత అక్క రాష్ట్రా ప్రభుత్వ మెడలు వంచి 42 శాతాన్ని సాధించిన ఘనత ఆమెకి దక్కుతుందన్నారు. అధికార మదంతో, రాజకీయ అవగాహన, స్పృహ లేనటువంటి తీన్మార్ మల్లన్న ప్రభుత్వానికి బోకర్ లాగా పని చేస్తూ మాట్లాడడం సరికాదన్నారు. బిసి 42 శాతం రిజర్వేషన్ సాధించినట్లయితే, రాష్ట్రంలోని బీసీ లందరికీ సమన్యాయం జరుగుతుందని ఉద్దేశంతోనే బిసి డిక్లరేషన్ ఉద్యమం ఆమె చేపట్టారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాఘవేందర్, రఫీక్, కాశం సాయిలు, రాము, భూమయ్య, భూమేష్, మౌలానా, అసద్ బేగ్, బుజ్జి, నరేష్, సంతోష్, సుధాకర్, మోసిన్, ప్రవీణ్, ఫిరోజ్, ముఖిద్ద్, ప్రవీణ్, రఫీఖాన్, సాయిలు, బంటి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బాలికల వసతి గృహానికి దూరంగా మార్చురీ గదిని నిర్మించండి

**సూర్య- బాన్సువాడరూరల్**



బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణంలో భాగం గా మార్చురీ గదిని బాలికల ఆశ్రమ వసతి గృహం దూరంగా ఉండేలా నిర్మించాలని కోరుతూ ఆస్పత్రి ఆర్ఎంవో సుజాతకు బిజెపి నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మార్చురీ గది వల్ల విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురికావడమే కాకుం డా భయాందోళనకుగురయ్యారన్నారు. నూతనంగా నిర్మిస్తున్న మార్చురీ గదిని వేరే చోటకు మార్చి నిర్మించాలన్నారు. మార్చురీ గదినీ, మార్చనీ పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు .కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కౌన్సిల్ సభ్యులు తుప్తి ప్రసాద్, నాయకులు చిదూర సాయిలు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి.అందే చిరంజీవి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్. సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ శివ శంకర్,సాయి.నాగరాజు సాయి రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ యువజన నైపుణ్యాలదినోత్సవం

**సూర్య బాన్సువాడ రూరల్.**




బాన్సువాడ మండల ంలోని కొత్తబాది గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో మేరా యువ భారత్ ,సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థు లకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. 2014 సం లో ఐక్యరాజ్య జనరల్ అసెంబ్లీలో తీర్మానం చేసి జూలై 15 నాడు వరల్డ్ స్కిల్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు . ప్రస్తుతం పదవ వార్షికోత్సవం జరుపుతున్నామ న్నారూ. ఈ సంవత్సరం థీమ్ AI టెక్నాలజీ ద్వారా ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించి, నాలుగోవ పారిశ్రామిక విప్లవం వైపు అడుగులు వేయాలన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ మాట్లాడుతూ నేటితరం యువత ఉద్యోగ సాధనే ముఖ్యం కాకుండా, ఉద్యోగాలను సృష్టించే విందంగా ముందుకు సాగాలన్నారు. మనలో నైపుణ్యత ఉంటేనే సాధనకు దోహదప డుతుంది అన్నారు. ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వినయ్ కుమార్, ప్రముఖ సామాజిక కార్యకర్త నరేష్ రాథోడ్ ,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ కళాశాల ప్రిన్సిపాల్ కమల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు దివిటి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ బయలుదేరారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆదేశానుసారం హైదరాబాదులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ డిక్లరేషన్ పై జరిగే మహాధర్నాకు హైదరాబాద్ బయలుదేరారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాలయాపన చేయకుండా వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లపై చట్టబద్ధత కల్పించాలన్నారు. మహాధర్నకు వెళ్ళినవారు. నల్లమడుగు సింగిల్ విండో చైర్మన్ రమేష్,మాజీ ఎంపీపీ ముదాం సాయిలు,మాజీ ఎంపిటిసి రూప్సింగ్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గన్నునాయక్,విట్టల్, రూప్సింగ్,శ్రీనివాస్, సత్యనారాయణ, యాదగిరి,మధర్ పాషా, ధనరాజ్,మనోహర్ తదితరులు ఉన్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన డిఎల్పిఓ

**సూర్య రెంజల్**



నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బోధన్ డి ఎల్పిఓ నాగరాజు పరిశీలించారు. రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం గృహ నిర్మాణం చేపట్టాలని, పనులను పూర్తి చేయాలని సూచించారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మించిన వారికి నిధులను కూడా విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మంజూరైన లబ్ధిదారులు గృహాలను కట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిఎల్పిఓ సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాణి, బోధన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు చీరడి రవి, లబ్ధిదారులు ఉన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం కుకునూరు వెంకటాపూర్ గ్రామాలలో ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి బాలకిషన్ తెలిపారు.
వీటిలో జామ ,ఉసిరి, మందారం, సీతాఫల్, గులాబీ, మొక్కలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు .అలాగే పెట్టిన మొక్కలను యజమానులు సంరక్షించుకోవాల్సిందిగా సూచించారు .అలాగే అన్ని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి సిబ్బంది మొక్కలను పంపిణీ చేస్తారని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు ఊరట

**సూర్య- నవీపేట్**



మహిళా సంఘాలు ఊరట చెందేలా రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించిందని ఏపిఎం భూమేశ్వర్ గౌడ్ అన్నారు. 2024 ఏప్రిల్ నుండి 2024 ఆగస్టుకు సంబంధించి స్వయం సహాయక సంఘాలు చెల్లించిన రుణాల వడ్డీని తిరిగి వారి ఖాతాలో జమ చేసింది. 1145 సంఘాలకు గాని ఒక కోటి 23 లక్షల 59 వేల 498 మంజూరు అయినవి. వాయిదాల ప్రకారం మహిళా సంఘాల సభ్యులు ప్రతినెల అసలుతో పాటు వడ్డీ చెల్లించాలి. పేద మహిళలకు వడ్డీ భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి నెల సక్రమంగా అసలు వడ్డీ చెల్లించిన స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాలలో ప్రభుత్వం తిరిగి వడ్డీ జమ చేస్తుంది. నేడు బోధన్ నియోజకవర్గ స్థాయిలో జరిగే ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా సరయూ ఫంక్షన్ హాల్ ఎడపల్లిలో మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా వడ్డీ రాయితీని పంపిణీ చేయడం జరుగుతుందని ఏపిఎం భూమేశ్వర్ గౌడ్ మంగళవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ రాయితీ ప్రకటించడంతో మహిళ సంఘాల సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## చెక్కుల అందజేత

**సూర్య - మోపాల్**

మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన ముగ్గురికి మంజూరైనా సీఎం సహాయనిధి చెక్కులను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ సోమవారం అందజేశారు. భాధిత కుటుంభ సభ్యులు రాజన్నకు రూ. 60వేలు,గంగాధర్ కు రూ. 25వేలు, అజీమ్ కు రూ. 40వేలు, చెక్కులను పంపిణీ చేసారు. వీడీసీ అధ్యక్షుడు వెంకట్రాం, శ్రీను, భూపతి, ముత్యం రెడ్డి, తదితరులున్నారు.

## చట్టాలను గౌరవించాలి

**సూర్య - మోపాల్**

చట్టాలను గౌరవించాలని, చట్టాలకు లోబడి నడుచుకోవాలని, ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని మోపాల్ ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. తానకుర్ద్ గ్రామంలో ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. నేరాలు, చట్టాలు, నిభందనలు, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సాయంత్రం వాహన తనిఖీల్లో భాగంగా డ్రాంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. చోదకులు శిరస్త్రాణాలు ధరించాలని సూసించారు. ఏఎస్సై పరమేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

# శవ రాజకీయాలు చేస్తున్న ప్రశాంత్ రెడ్డి

**- వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి**

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పనులు చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్చుకోలేని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని శవరాజకీయాలు మానుకోవాలని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి అన్నారు. ఇటీవల బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ మండలంలో నడ్కుడ గ్రామంలో గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు ఎక్స్గ్రేషియా ఇస్తామని ఇవ్వడం లేదు అని అబద్ధపు మాటలు మాట్లాడటం జరిగిందని,కానీ ప్రశాంత్ రెడ్డి మాటలు పూర్తిగా అవాస్తవమని రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు ఎక్స్గ్రేషియా ఇస్తుందని అందులో బాల్కొండ నియోజకవర్గంలో 18 మందికి, నిజామాబాద్ జిల్లాలో 55 మందికి ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు. ప్రశాంత్ రెడ్డి మాటలకు స్పందిస్తూ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి చర్చకు రావాలని సవాల్ చేయడం జరిగిందని దానికి మేమందరం సిద్ధంగా ఉన్నామని ఈ నెల 17వ తేదీన ప్రశాంత్ రెడ్డి సొంత ఇంటికి గల్ఫ్ బాధిత కుటుంబాలు తీసుకొని వెళ్లి వాస్తవాలను ప్రశాంత్ రెడ్డికి తెలిసే విధంగా చూపిస్తామని ముత్యం రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన ప్రశాంత్ రెడ్డి శవ రాజకీయాలు చేశారని ప్రభుత్వంపై అబద్ధపు మాటలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు ఎక్స్గ్రేషియా అందిస్తుంటే ఇవ్వడం లేదు అని చెప్పడం చూస్తుంటే ఆయనకు గల్ఫ్ బాధిత కుటుంబాల పట్ల పూర్తిగా అవగాహన గాని సమాచారం గాని లేదు అని తెలుస్తుంది అని ,గతంలో మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి ఆయన విలువను తక్కువ చేసుకునే విధంగా మాటలు మాట్లాడుతున్నాడని ఏదైనా విషయంపై మాట్లాడే ముందు పూర్తి సమాచారం తెలుసుకొని మాట్లాడాలని నర్సారెడ్డి తెలిపారు. ఈనెల 17వ తేదీన బాల్కొండ నియోజకవర్గంలో ఇప్పటికే 18 మందికి ఎక్స్గ్రేషియా చెల్లించిన కుటుంబాలను తీసుకువచ్చి వేల్పూర్ మండలం గాంధీ విగ్రహం వద్ద పరిచయవేదిక ఏర్పాటు చేసి ప్రశాంత్ రెడ్డికి ఎక్స్గ్రేషియా తీసుకున్న కుటుంబాలను పరిచయం చేస్తామని ప్రశాంత్ రెడ్డి 17వ తేదీన వేల్పూర్ మండలం గాంధీ విగ్రహం దగ్గరికి రావాలని నర్సారెడ్డి సవాల్ చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగప్రసాద్ మాట్లాడుతూ గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రశాంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి మాకు లేదు అని కొందరు అనుకోవచ్చు. కానీ ప్రశాంత్ రెడ్డి దిగజారిపోయి మాట్లాడుతుంటే కాంగ్రెస్ కార్యకర్తగా ప్రశాంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మాకు ఉంది అని, గతంలో టిఆర్ఎస్ అధికార ంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా గల్ఫ్ బాధితుల గురించిపట్టించుకోలేదని, కేవలం వారిని ఓట్ల కొరకు మాత్రమే వాడుకుంది అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గల్ఫ్ కుటుంబాలను ఆదుకోవాలని ఏదైనా కారణాలవల్ల గల్ఫ్ లో చనిపోయిన వారికి ఎక్స్గ్రేషియా చెల్లించే కార్యక్రమాన్ని తీసుకుంది అని ఆయన అన్నారు రేవంత్ రెడ్డి గారిని తక్కువ చేసే విధంగా ప్రజలకు అబద్ధపు మాటలు చెప్పి రాష్ట్ర ప్రభు త్వాన్ని కించపరిచే విధంగా కేసీఆర్ ఆడుతున్న నాటకంలో భాగంగానే ప్రశాంత్ రెడ్డి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని, రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం అండగా నిలుస్తుంటే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణనీ చూసి ఓర్వలేక ఇలాంటి అబద్ధపు మాటలు ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని, ప్రశాంత్ రెడ్డి మాటలను ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మీకు సవాల్ చేయడం జరిగింది అని, ఆ సవాలు మీరు స్వీకరించి ఈనెల 17వ తేదీన వేల్పూర్ మండలానికి రావాలని అన్నారు. ప్రశాంత్ రెడ్డి గల్ఫ్ బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా రావడం లేదు అని ఏ విధంగా మాట్లాడాడో ఆ విషయం అబద్ధము అని ఆయనకు ప్రజలకు తెలియజేయడానికి ఈ నెల 17వ తేదీన వేల్పూర్ మండల కేంద్రంలో గల్ఫ్ బాధిత కుటుంబాలతో పరిచయ వేదిక ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఈ వేదికగా బాల్కొండ నియోజకవర్గంలో ఏవైతే 18 కుటుం బాలు ప్రభుత్వం నుండి గల్ఫ్ బాధిత ఎక్స్గ్రేషియా పొందాయో వారిని తీసుకు వచ్చి ప్రశాంత్ రెడ్డి చెప్పిన మాటలు అబద్ధము అని ప్రశాంత్ రెడ్డికి పరిచయం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని, కావున ఈనెల 17వ తేదీన ప్రశాంత్ రెడ్డి తన సొంత మండలమైన వేల్పూర్ మండల కేంద్రానికి వచ్చి వాస్తవాలను తెలుసుకోవాలని గంగ ప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో దామోదర్ గౌడ్ ,రమణ, భగవాన్ దాస్ భూమారెడ్డి,శ్రీధర్, రాము,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**- బిజెపి**

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీ నాయ కులు తప్పుడు ఆరోప ణలు మాను కోవాలని, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పైడి రాజశేఖర్ రెడ్డి చెప్పారు. మంగళ వారం మండలంలోని తిప్పాపూ ర్ లో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన పదిమంది బిజెపి నాయ కులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ నాయకులు చెప్పడం సిగ్గు చేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్క బీజేపీ కార్యకర్త చేరలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరకుంటే ఇందిరమ్మ బిల్లులు నిలిపివేస్తామని బెదిరి స్తున్నారని, అలాంటి బెదిరింపులకు పార్టీ నాయకులు కార్యకర్తలు భయ పడాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగేటి నర్సారెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బసవ రెడ్డి, కొండ సాయిలు, మల్లేష్ రెడ్డి,ఉరాడి భాస్కర్, వసంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్ డే

**- అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్**

**సూర్య బాన్సువాడ**




వరల్డ్ యూత్ సిల్క్ డే సందర్భంగా ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ, పిజి, కళాశాల లో జరిగిన సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బట్టువిట్టల్ పాల్గొని కొత్త కొత్త ఆవిష్కరణలకు యువత ఐ కాన్ గా మారాలని తన అనుభవాన్ని వ్యక్తం చేశారు నేటి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు యువతలో ఉన్న నైపుణ్యా లను ఆవిష్కరణ చేసుకొని ఆర్థిక అభివృద్ధిని కీర్తి ప్రతిష్టలను పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోతరాజు, శ్రీనివాస్, అనిత, అనిల్ కుమార్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు

## రామాలయ నిర్మాణానికి విరాళాల వెల్లువ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి మంగళ వారం మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దాయారి సాయి రెడ్డి 11 వేల 116 రూపాయల విరాళాన్ని అందజేశారు. అలాగే నాగర్తి విట్టల్ రెడ్డి 21 వేలు, తిప్పాపూర్ మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వంగేటి నర్సారెడ్డి 11 వేల రూపాయలు, వంగేటి సాయిరెడ్డి 5 వేల రూపాయల విరాళాన్ని మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా తక్కల్ల నర్సారెడ్డి మాట్లాడుతూ అయోధ్య స్ఫూర్తితో నిర్మిస్తున్న రామ మందిర నిర్మాణానికి దాతలు పెద్ద ఎత్తున సహకరిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు చంద్ర రెడ్డి ఉన్నారు

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో మంగళవారం రోజు ఉదయం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను నలుగురు లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదా రులు నియోజకవర్గ ఇంఛార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలేటి రాములు, గోపి, మల్లారెడ్డి, డిష్ రవి, రాము, శ్రీనివాస్, గంగారాం, మయుర్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

**-మండల విద్యాధికారి షౌకత్**

**సూర్య,లింగంపేట్**



మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని లింగం పేట్ విద్యాధికారి షౌకత్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు.ఆయన మంగళవారం లింగంపేట్ మండలం లోని పరుమల్ల,శెట్పల్లి సంగారెడ్డి, లొంకలపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అటెం డెన్స్ అన్ని పాఠశాలలో 100 శాతం నమోదు చేయాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు.ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ టెస్ట్ రిపోర్ట్ చూడడం జరిగిందన్నారు. వాటిని రిజల్ట్ ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు.తరగతి గదులు పరిశీలన చేస్తూ ఉపాధ్యాయుల బోధిస్తున్నను క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేస్తూ వారు ఏం బోధిస్తున్నారో వాటి వివరాలు తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. యుడైస్ ప్లేస్ లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని అన్నారు.టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్,వర్క్ బుక్స్,తోపాటు యూనిఫామ్స్ ఎంట్రీని ఐఎస్ఎంఎస్ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని ఉపాధ్యా యులకు సూచించారు.విద్యార్థులు చదువులో నైపుణ్యం సాధించే విధంగా కృషి చేయాలన్నారు.వీరి వెంట ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఫణి కుమార్ రాజు, ఉమామహేశ్వరి, రాజేందర్,సందీప్ కుమార్, ఉపాధ్యాయ బృందం సౌమ్య,మమత, దామోదర్, రాజు, వరలక్ష్మి, సవిత, నాగరాజు,సిఆర్పి రాజు ఉన్నారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పర్సనల్ అసిస్టెంట్ మురళి మనోహర్ గారికి నిజాంసారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీల ధర్నాకు తరలిన మండల బిఆర్ఎస్ నాయకులు




**సూర్య, నాగిరెడ్డిపేట్**

ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన బిసి నాయకుల మహాధర్నా కార్యక్రమానికి నాగిరెడ్డిపేట్ మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్, మండల మాజీ జెడ్పిటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రాల సిద్దయ్య, నాయకులు సంతోష్ గౌడ్, బాబురావు, వంశీకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బీసీ నాయకులు ఉన్నారు.

# బాడ్సి సబ్ స్టేషన్ లో ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

## - రాణాకుర్దు లో ఈత వన మాహొత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ నియోజవర్గంలోని మోపాల్ మండలం బాడ్సి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్లను సబ్ స్టేషన్ లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అందులోనే భాగంగా 33/11 కె.వి విద్యుత్ డిచ్పల్లి నుండి బాడ్సి గ్రామానికి కరెంటు లైన్ ను వేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరమని, పంటలకు ఎలాంటి నష్టం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ పి డి సి ఎల్ సిఎండి వరుణ్ రెడ్డికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక లైను వేయడానికి 28 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. 120 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టమని ధర్పల్లి సబ్ డివిజన్ కోసం ప్రతిపాదనలు పంపించామని,



డివిజన్ ఏర్పాటు చేసుకొని, వివిధ 12 గ్రామాలకు సబ్ స్టేషన్లు కావాలని సీఎం రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను కోరినామని రూరల్ ఎమ్మెల్యే అన్నారు. విద్యుత్ శాఖ కు సంబంధించిన ఉద్యోగులు గతంలో కంటే ఈసారి బాగానే పనిచేశారని ఎమ్మెల్యే అభినందించారు. మోపాల్ మండలంలోని రాణాకుర్దు గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఏర్పాటు చేసిన ఈత వన మహొత్సవంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనమాహొత్సవంను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం పర్యావరణ సమస్య ఎదుర్కొంటుందని, భూతాపం పెరిగి వాతావరణంలో సమస్యల లోపిస్తుందని, ఇటువంటి సమస్య రాకుండా ప్రతి కుటుంబం 6 మొక్కలు నాటాలని, సంరక్షించి భావితరాలకు అందించాలని ఆయన అన్నారు. గ్రామంలో ఇల్లు లేని పేదలకు, అర్హత ఉన్నవారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కట్టిబడి ఉన్నానని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఎన్ డి సి సి బి వైస్ చైర్మన్ నల్ల శేఖర్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ రాపల్లి రవీందర్ రమేష్ రెడ్డి,ఏ డి ఈ బాలేష్ కుమార్, ఎక్సైజ్ ఈ ఎస్ మల్లారెడ్డి, సిఐ సుస్మిత,ఎస్సై మల్లేష్, మండల అధ్యక్షులు ఎల్లోల సాయ రెడ్డి, గిరిజన కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య రెడ్డి, గంగ ప్రసాద్, అరికెల రాజారెడ్డి, జలంధర్ రెడ్డి,లింగన్న ప్రవీణ్ అధికారులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో

## బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



డిచ్పల్లి వద్ద గల తెలంగాణ యూనివర్సిటీ నందు ద్వితీయ స్నాతకోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, మంగళవారం బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది . పర్యటన నేపథ్యంలో సంబంధిత తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లను కూడా పర్యవేక్షించడం జరిగింది.అనంతరం డిచిపల్లి 7వ బెటాలియన్ లో గెస్ట్ హౌస్ లోని బందొబస్ట్ ఏర్పాట్లను క్షుణ్ణముగా చూసారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ శ్రీ యాదగిరి వారి సిబ్బంది , 7వ బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణ , అసిస్టెంట్ కమాండెంట్ కె.పి. సత్యనారాయణ, డిచ్పల్లి CI శ్రీ వినోద్ మరియు ఎస్సై షరీఫ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏపీ హెూమ్ మినిస్టర్ ని కలిసిన కమ్మ సత్యనారాయణ

**సూర్య- బాన్సువాడ**



ఆంధ్రప్రదేశ్ హెూంశాఖమాత్యులు శ్రీమతి వంగలపూడి అనితను నిజామాబాద్ జిల్లా టిడిపిమాజీ ఉపాధ్యక్షులు, విజయలక్ష్మి ధన్వశ్రీ రైస్ ఇండస్ట్రీస్ చైర్మన్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ కమ్మ సత్యనారాయణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.
అమరావతిలో ఆమెను కలిసిన ఆయన ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో పలు పదవులు చేపట్టి, పార్టీ బలోపేతానికి కృషి చేశానని ఆమెకు వివరించారు. బాన్సువాడ నియోజకవర్గం తన స్వగ్రామైన తిమ్మాపూర్ లోని తెలంగాణ తిరుమల దేవస్థానం, విశిష్టత గురించి ఆమెకు వివరించినట్లు తెలిపారు.

# పిట్లం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విజయ శేఖర్

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా విజయ శేఖర్ మంగళవారం 10 బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తాన ని విద్యార్థిని విద్యార్థులకు మేలైన విద్యను అందించడం అందించడంలో వినూత్నమైన పద్ధతులను అవలంబించి మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. సిబ్బంది సిబ్బందిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నత ప్రమాణాలు సాధించే దిశగా పయనిస్తామని ఆయన తెలిపారు.

# మంత్రి సీతక్కను కలిసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర పంచాయతి రాజ్, మహిళా సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తొలిసారిగా జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు డు, ప్రైవేటు ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకన్నగారి బాగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

## నూతన కెజిబివి ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీ నూతన భవనమును ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆదేశానుసారము నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ నూతన కేజీబీవి భవనమ సందర్శించారు.నూతన భవనంనకు సంబంధి ంచిన పనులను అతి త్వరగా పూర్తిచేయాలని , పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని ,రోడ్డు మార్గము వేయించాలని మరియు నూతన భవన పనులు అతి త్వరగా పూర్తి చేయించి విద్యార్థినులకు నూతన భవనమును అందించాలని కాంట్రాక్టర్ ఆలీని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల ఎమ్మార్వో ముంతాజోద్దీన్ ఎంపీడీవో శ్రీ గౌస్ మొయినుద్దీన్, ఆర్ ఐ శ్రీ రాఘవేందర్ రావు,ఎం ఈ ఓ రవి కుమార్,ఏ ఈ మురళి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జీ వినోద తదితరులు పాల్గొన్నారు

### నూతన సిఐ,ఎస్సై లను సన్మానించిన బిజెపి నాయకుడు

**సూర్య నాగిరెడ్డిపేట్,**



ఎల్లారెడ్డి సిఐ గా రాజిరెడ్డి, నాగిరెడ్డిపేట్ ఎస్సైగా భార్గవ్ గౌడ్, లు ఇటీవలే నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల బిజెపి నాయకుడు సంతోష్ గౌడ్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

### ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి

-తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో మొక్కలు నాటిన మంత్రి సీతక్క

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్(బాలికలు) లో వన మహొత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొని చెట్లు నాటిన జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో ముస్తాబుచేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహొత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ సారి మరింత విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యత సాధించాలనే సంకల్పంతో ముందడుగు వేసింది. అన్నారూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అటవీ శాఖ అధికారి బోగా నిఖిత, బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులు వివరాలను నమోదు చేసుకోవాలి

**- ఏఈఓ**

**సూర్య నిజాంసాగర్**



రైతులు తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి సాగర్ అన్నారు. మంగళవారం వడ్డేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని రైతులను కోరారు ప్రభుత్వం అందించే రైతు పథకాలు అన్నిటికీ కూడా రైతు నమోదు ప్రత్యేక గుర్తింపు నంబర్ ఖచ్చితంగా ఉండాల్సిందే అన్నారు.. రైతు నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అందించే రైతు సంక్షేమ పథకాలు అన్నిటికీ అర్హత సాధిస్తారు అన్నారు. వివరాలను రైతు నమోదు చేయించుకోని రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండదు. అన్నారు. ప్రతి రైతు ప్రత్యేక నంబర్ పొందుటకు తమ వివరాలను నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు . రైతు నమోదు చేయించుకుంటకు రైతులు తమ ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డు లింక్ ఉన్న ఫోన్, పట్టా పాస్ పుస్తకం తీసుకొని వచ్చి రైతు వేదికలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చెరుకు పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**-మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్**

**02సూర్య, నాగిరెడ్డి పేట్**



చెరుకు పంట లో వచ్చే చీడపీడల నివా రణ కోసం చెరుకు రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసా య అధికారి సాయికిరణ్ సూచించా రు. మంగళ వారం మండలంలోని తాండూర్ గ్రామంలో సాగు చేస్తున్న చెరుకు పంటలను పరిశీలించారు. తాండూర్ గ్రామ శివారులో 12 ఎకరా లలో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో C0297, CO 1218 రాటూన్ (పునరుత్పత్తి) రకాల చెరుకు పంటలను వ్యవసాయ అధికారి సాయికిరణ్ రైతులతో కలిసి పరిశీలించి, చెరుకు పం టలో వచ్చే తెగుళ్ల నివారణ కోసం ఏయే మందు లు పిచికారి చేయాలో రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. చెరు కు పంటకు సోకిన మోగిపురుగు నివారణ కోసం క్లోరంటనిలిప్రోల్ మందు ను పిచికారి చేయా లని, పంటకు అందించే భాస్వరం, యూరియాను గుళి కల రూపంలో చల్లే బదులుగా స్ప్రే రూపంలో నానో డిఎపి, నానో యూరి యా ద్రావణాలను పిచికారి రూపం లో అందిస్తే పంటకు ఎక్కువ పోషకా లు అందించడమే కాకుండా భూమి చౌడు బారినకుండా పడకుండా కాపా డుకోవచ్చని సూచించారు. కార్యక్ర మంలో రైతు నాగేశ్వర్ రెడ్డి ఉన్నారు.

# పెంచిన పెన్షన్ సాధనకై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగుల,మరో సమర భేరి...!

**- జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ . వికలాంగుల అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి లో మంగళవారం పెంచిన పెన్షన్ సాధనకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగులు చేయూత పెన్షన్ దారులు మరో సమరభేరిని చేయడానికి తయారుగా ఉండాలని జిల్లా ఇంచార్జ్ మంథని సామేల్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు ఎల్లాడి పట్టణ కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ ఆవరణలో వున్న తెలంగాణ తల్లి ప్రాంగణంలో వికలాంగులతో చేయూత దారుల సమావేశంలో,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరైనారు, ఆయన మాట్లాడుతూ ఆగస్టు 13న హైదరాబాదులో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన విజయవం తానికి ఈ నెల 18న నిజామాబాద్ లో వికాలాం గులు చేయుట పెన్షన్ దారులు సన్నాహక సమావేశ సదస్సు ఉంటుందని ఆ సదస్సుకు



ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశానికి నిజామాబాద్ లోని లక్ష్మీ కళ్యాణ మండపం లో జరుగుతుందని దానికి వేలాదిగా వికలాంగులు పెన్షన్దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ హామీ ప్రకారం వికలాంగులకు పెన్షన్ 6000 వృద్ధులు వింతందుల ఇతర చేయుట పెన్షన్దారులకు 4, వెలు ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని తక్షణమే పెంచిన పెన్షన్లను అందజేయాలని ఆయన అన్నారు, అనంతరం వికలాంగుల జిల్లా అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్త మాట్లాడుతూ ఇప్పటికే 18 నెలల పెన్షన్ బకాయిలు ఒక్కొక్కరి కి 36 వేల చొప్పున అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు ఆగస్టు 13న వికలాం గులు చేయుత పెన్షన్ దారులతో చలో హైదరా బాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అందుకోసం ఈనెల 18న నిజామాబాద్ లో లక్ష్మీ కళ్యాణం మండలంలో జరిగే సదస్సుకు అందరూ వికలాం గులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, హాజరు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్ర మంలో నాయకులు  కంతి పద్మారావు, ప్రవీణ్ ఎల్ల బాబు ,కొత్తోల్ల యాదగిరి,బానపురం లావణ్య, ఇనుగుర్తి రాజనర్సు, కాస్తారిశైలేష్, వికలాంగులు పెన్షన్ దారులుతదితరులు పాల్గొన్నారు

# సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**- బాధిత కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం వెంటనే చెల్లించాలి. -దికార్మిక సంఘాల జేఏసీ డిమాండ్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

సిగాచి పరిశ్రమ బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎం.సుధా కర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎన్.దాసు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు హన్మండ్లు లు టిఆర్ఎస్ కే వి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మిలు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరిందని, వీరితోపాటు తీవ్రంగా గాయపడిన కార్మికుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదానికి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రధాన కారణమని,




వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలన్నిటిలో పరిశ్రమల శాఖ మిగతా సంబంధిత శాఖల సహకారంతో తనిఖీలు చేపట్టాలన్నారు. కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు, ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలన్నారు. వలస కార్మిక చట్టం అమలుపై సమీక్ష చేయాలన్నారు. వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు, వారి కుటుంబాలకు నివాస ఇతర మౌలిక సదుపాయాలు యాజమాన్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పరిశ్రమల శాఖను డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని, చేతులు దులుపుకునే ప్రయత్నాలు చేస్తే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, కోశాధికారి సాయ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, రఫీయుద్దీన్, జాదో మురళి రాములు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జీ.భూమయ్య, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, సహాయ కార్యదర్శి శివకుమార్ ఏఐసిసిటియు జిల్లా అధ్యక్షులు ఖాజామొయినుద్దీన్ వివిధ సంఘాల నాయకులు గణేష్, విగ్నేష్, సాయిబాబా, గంగాధర్, భారతి, సురేష్ గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా పండుగ

**సూర్య- నవీపేట్**



సీత్లా పండుగను మండలంలో గల మద్దేపల్లి గ్రామంలో మంగళవారం గిరిజనులు ఘనంగా జరుపుకు న్నారు. సాంప్రదాయ దుస్తులను ధరించి గ్రామంలో గిరిజన యువతులు, మహిళలు, యువకు లు, సీత్లా భవాని దేవికి నైవేద్యం సమర్పించేందుకు నృత్యాలు చేస్తూ గ్రామ పొలిమేరకు తరలి వెళ్లారు. సీత్లా భవాని దేవికి నైవేద్యం సమర్పించి వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని, తాండవాసుల ఆరోగ్యంగా ఉండాలని, పశుసంపద అభివృద్ధి చెందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో వచ్చే ఈ పండగను గిరిజనులు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహి స్తారు. ఈ కార్యక్రమంలో అర్జున్ నాయక్, నాగేష్ నాయక్, శివ నాయక్ భూమా నాయక్, రాములు మరియు మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిట్లం 'సమస్యలను సత్వరమే పరిష్కరించాలి'

**సూర్య పిట్లం**



పిట్లం సబ్ స్టేషన్ వద్ద మంగళవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి NZB జిల్లా విద్యుత్ వినియోగదారుల ఫోరం ఛైర్ పర్సన్ నారాయణ హాజరయ్యారు. విద్యుత్ వినియోగ దారుల నుంచి ఆయన నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తో మాట్లాడారు. సమస్యలను పరిశీలి ంచి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఛైర్పర్సన్ ఆదేశించారు.

## ప్రకృతిని నాశనం చేస్తే భావితరాలకు ఇబ్బందులు

**- పోచారం**

**సూర్య -బాన్సువాడరూరల్**




ప్రకృతిని నాశనం చేస్తే భావితరా లకు ఇబ్బందులు తప్పవని,అటవీ సంపదను కాపాడుకుంటే మానవ మనుగడకు భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారంశ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ ఎస్ఆర్ఎన్ కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవంలో భాగంగా మంగళవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యా ర్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,చెట్లను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రకృతిని నాశనం చేస్తే భావితరాలకు ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆటో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు,సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రిన్సిపాల్ గంగాధర్, మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, వెంకన్న గుప్తా, కృష్ణారెడ్డి, ఎజాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**సూర్య పిట్లం**



పిట్లంలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకులంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. SI రాజు మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయో వివరించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్లను క్లిక్ చేయవద్దన్నారు. బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని సూచించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

**సూర్య- బిక్కనూర్**



పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వన భోజనాలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి ఆధ్వర్యంలో వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి రైతులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడే వంటలు చేసుకుని వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘ ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శాంభవి ట్రేడ్స్ లో అగ్నిప్రమాదం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోని శాంభవి హై స్కూల్ అనుకుని ఉన్నటువంటి శాంభవి ట్రెడ్స్ హార్డ్ వేర్ దుకాణంలో సోమవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించిందనీ రవీన్ ప్రసాద్ తెలిపారు.విషయం తెలుసుకున్న అగ్నిమాపక బృందం హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అర్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఫైర్ అధికారి శేఖర్, రంజిత్,రాజశేఖర్,హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేకుండా మొరం తవ్వితే చట్టరిత్యా చర్యలు

**-ఎస్ఐ ప్రదీప్ కుమార్**

**సూర్యలింగంపేట్**



పర్మిషన్ లేకుండా మొరం తవ్వకాలు చేపడితే చట్టరిత్యా చర్యలు తీసుకోక తప్పదని అక్రమ మోరం తవ్వకదారులకు ఎస్ఐ దీపక్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం అక్రమ మొరాం తవ్వకాలు చేపట్టిన ఒక జేసిబి, రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు.ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని బాణపూర్ శివారులో పర్మిషన్ లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్నారని సమాచారం మేరకు సోమవారం రాత్రి పోలీస్ సిబ్బందితో బానపూర్ గ్రామ శివారులోని దండ్ల గుట్ట వద్ద వెళ్లి చూడగా ఒక చేసిబి,రెండు ట్రాక్టర్లు మొరం తవ్వి అక్రమంగా తరలించడంతో వారిని పట్టుకొని అధీనంలోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ఉత్తర సహకార సంఘంగా సాలూరా సహకార సంఘం గుర్తింపు

**సూర్య బోధన్**



నాబార్డ్ వారి 44వ వార్షికోత్సవం సందర్భంగా, నాబార్డ్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్లో మంగళవారం వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా తరపున సాలూర సహకార సంఘం అందించిన సేవలకు గాను ఉత్తమ సహకార సంఘముగా గుర్తించి శాలువా మెమెంటో ద్వారా సంఘం తరపున సంఘ కార్యదర్శి బి. బస్వంత రావుని సన్మానించారు. ఈ సందర్భంగా సాలూరా సొసైటీ ఛైర్మన్ అలె జనార్దన్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సహకరించిన  పాలకవర్గం, రైతులకు, సిబ్బందికి అభినందనలు తెలుపుతూ అదేవిధంగా నాబార్డ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

